సాక్షి అనంతపురం

మంగళవారం । 14 । ఫిబ్రవరి । 2023



టన్ను చీనీ @ రూ.34 వేలు

అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో సోమవారం టన్ను చీనీకాయలు గరిష్టంగా రూ.34 వేలు పలికాయి.



కిలో టమాట రూ.20

కక్కలపల్లి మండీలో సోమవారం కిలో టమాట గరిష్టంగా రూ.22, కనిష్టంగా రూ.4.50, సరాసరిన రూ.10 ప్రకారం క్రయవిక్రయాలు జరిగాయి.

గరిష్టం/కనిష్టం 37.1°/ 13.3°

జిల్లా అంతటా సోమవారం పగటి ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. రాత్రి ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గడంతో వేకువ జామున కొన్ని ప్రాంతాల్లో చలి వాతావరణం కొనసాగుతోంది.

న్యూస్‌రీల్

నేటి నుంచి 28 వరకు కలెక్టర్ సెలవు

అనంతపురం అర్బన్: కలెక్టర్ నాగలక్ష్మి వ్యక్తిగత పనుల నేపథ్యంలో మంగళవారం నుంచి ఈ నెల 28 వరకు సెలవు పెట్టారు. అంతవరకు కలెక్టర్ బాధ్యతలను జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్‌కు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. కలెక్టర్ తిరిగి విధులకు హాజరయ్యే వరకు జేసీనే ఎఫ్‌ఏసీగా వ్యవహరిస్తారు.

25 వరకు రబీ ఈ-క్రాప్ గడువు

అనంతపురం అగ్రికల్చర్: రబీ ఈ-క్రాప్ నమోదు ఈ నెల 25లోపు చేసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి (డీఏఓ) బి.చంద్రానాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదట ఈ నెల 15 గడువు విధించినా.. రాష్ట్రంలో పలు జిల్లాల్లో 20 నుంచి 25 శాతం వరకు పెండింగ్ ఉన్నందున... తుది గడువు 25వ తేదీగా ప్రకటించారన్నారు. జిల్లాకు సంబంధించి ఇప్పటికే 98 శాతం ఈ-క్రాప్ నమోదు పూర్తయిందన్నారు. 3.25 లక్షల ఎకరాల వరకు పంట నమోదు జరిగిందన్నారు. ప్రధానంగా పప్పుశనగ, వేరుశనగ, వరి, జొన్న, మొక్కజొన్నతో పాటు కొర్ర, మినుము, పెసర, ఉలవ, కుసుమ, పొద్దుతిరుగుడు తదితర పంటలు సాగులోకి వచ్చాయన్నారు. మిగిలిన 2 శాతం ఈ-క్రాప్ త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.

సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై నేడు సమీక్ష

అనంతపురం అర్బన్: సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు, స్పందన కార్యక్రమంపై అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల అధికారులకు మంగళవారం రాష్ట్ర ప్రణాళిక శాఖ కార్యదర్శి విజయకుమార్ ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ప్రేమ్‌చంద్ తెలిపారు. జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులకు ఓరియంటేషన్ కార్యక్రమం నగర సమీపంలోని బళ్లారి రోడ్డులో గల ఎంవైఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు, స్పందన అర్జీల పరిష్కార అంశాలపై రాష్ట్ర ప్రణాళిక శాఖ కార్యదర్శి సమీక్షిస్తారన్నారు.

- వారం వ్యవధిలో రెండు నోటిఫికేషన్లు
- డిగ్రీ పూర్తికి ఎనిమిదేళ్లు గరిష్ట వ్యవధని ఒకసారి..
- కాదు ఆరేళ్లేనంటూ మరోసారి..
- ఆందోళనలో విద్యార్థులు
- ఎస్కేయూ ఉన్నతాధికారుల నిర్లక్ష్యంపై మండిపాటు



ఎస్కేయూనివర్సిటీలో ఆందోళన చేస్తున్న విద్యార్థులు

ఏమిటీ గందరగోళం?

అనంతపురం: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ అధికారులు జారీ చేసిన పరీక్షల నోటిఫికేషన్ డిగ్రీ విద్యార్థులను గందరగోళంలోకి నెట్టింది. మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సును ఎనిమిదేళ్లలోపు పూర్తి చేసుకోవాలని ఒకసారి.. కాదు పాత నిబంధనల మేరకు ఆరేళ్లే అని మరోసారి నోటిఫికేషన్ విడుదల చేశారు. దీంతో పరీక్షలకు దరఖాస్తు చేసుకునేందుకు ఎవరు అర్హులో.. ఎవరు కారో తెలియక విద్యార్థులు తికమకపడుతున్నారు. స్పష్టత కోసం ఆందోళనకు దిగాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వివరాలిలా ఉన్నాయి. నిబంధనల ప్రకారం డిగ్రీ కోర్సు మూడేళ్లలోపు పూర్తి చేయాలి. ఎవరైనా సబ్జెక్టులు మిగిలితే వాటిని ఆరేళ్లలోపు పూర్తి చేసుకోవచ్చు. అయితే ఎస్కేయూ అధికారులు జనవరి 24న విడుదల చేసిన పరీక్షల నోటిఫికేషన్‌లో ఎనిమిదేళ్లలోపు పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. కోర్సు పూర్తికి నిర్దేశిత కాల వ్యవధిని పెంచారని విద్యార్థులు భావించారు. ఈ మేరకు ఫెయిలై ఎనిమిదేళ్లలోపు అర్హత ఉన్న బ్యాక్‌లాగ్స్ వారు దరఖాస్తు చేసుకున్నారు.

రెండో నోటిఫికేషన్‌తో అయోమయం

మూడేళ్ల డిగ్రీ కోర్సును ఆరేళ్లలోపు మాత్రమే పూర్తి చేయాలని, అందుకు అర్హులైన వారు మాత్రమే పరీక్షలకు దరఖాస్తు చేసుకోవాలని యూనివర్సిటీ అధికారులు జనవరి 30న రెండో నోటిఫికేషన్ విడుదల చేశారు. తొలి నోటిఫికేషన్‌ను నమ్మి దరఖాస్తు చేసుకున్న వారు.. రెండో నోటిఫికేషన్ చూశాక అయోమయంలో పడ్డారు. తమకు మొదటి నోటిఫికేషన్ మేరకు పరీక్ష రాసేందుకు అవకాశం కల్పించాలని కోరినా ఉన్నతాధికారులను స్పందించలేదు. దీంతో విద్యార్థులు క్యాంపస్‌లో ఆందోళనలకు దిగుతున్నారు.

న్యాయం చేయాలి

ఎస్కేయూ ఉన్నతాధికారుల నిర్లక్ష్య వైఖరిపై ఐక్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం యూనివర్సిటీలో ఆందోళన నిర్వహించారు. డిగ్రీ కోర్సును గరిష్టంగా 8 సంవత్సరాల్లోపు పూర్తి చేయాలన్న నిబంధనను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అందరికీ అవకాశం కల్పించేలా మెగా సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించి, న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ విద్యార్థి విభాగం నాయకుడు హేమంత్‌కుమార్, ఎస్‌ఎఫ్‌ఐ నాయకుడు సూర్యచంద్ర యాదవ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహమ్మద్ అబ్బాస్, ఏఐఎస్‌ఏ రాష్ట్ర అధ్యక్షుడు వేమన, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి వీరేంద్ర, బీఎస్‌పీ నాయకులు హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు వేగవంతం

అనంతపురం టౌన్: గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ప్రాజెక్టు డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఏపీడీ, ఏపీఓలతో ఆయన కాన్ఫరెన్సు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ముగిసిందన్నారు. ఉపాధి పనులకు వచ్చే కూలీల సంఖ్య రోజుకు లక్ష ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మండలం యూనిట్‌గా తీసుకొని రోజుకు 4వేల మందికి పైగా పనులకు వచ్చే విధంగా ఉపాధి హామీ సిబ్బంది కూలీలకు అవగాహన కల్పించాలన్నారు. మార్చి 31లోగా జిల్లా వ్యాప్తంగా 1.10కోట్ల పనిదినాలు లక్ష్యం పెట్టుకున్నట్లు వెల్లడించారు. ఇందుకు తగ్గట్టుగా సిబ్బంది ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. పనులకు వచ్చే కూలీల సంఖ్య పెంచే విధంగా చూడాలన్నారు. విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అచ్చంపల్లిలో కోడ్ ఉల్లంఘన



అచ్చంపల్లిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, టీడీపీ జెండాను కట్టిన దృశ్యం

కంబదూరు: పశ్చిమ రాయలసీమ పట్టభద్ర, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు ఈ నెల 9వ తేదీన నోటిఫికేషన్ విడుదలైంది. అదే రోజు నుంచి ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో రాజకీయ పార్టీల నేతల విగ్రహాలకు ముసుగులు వేశారు. అయితే అచ్చంపల్లిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని మాత్రం అధికారులు వదిలేశారు. మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి, టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి రామ్మోహన్‌చౌదరి, కన్వీనర్ శివన్న సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం అచ్చంపల్లిలో 'ఇదేమి ఖర్మ' కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి టీడీపీ జెండాను కట్టారు. తద్వారా ఎన్నికల కోడ్‌ను యథేచ్ఛగా ఉల్లంఘించారు. ఈ విషయం తహసీల్దార్, ఎంపీడీఓలకు తెలిసినా ఫిర్యాదు చేయలేదు. పోలీసులు కూడా తమకు ఫిర్యాదు రానందున కేసు నమోదు చేయలేదని చెబుతున్నారు.

'పైపై పూత'పై కలెక్టర్ ఆరా

అనంతపురం సెంట్రల్: ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయ మరమ్మతు పనుల్లో చేతివాటం చూపారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అంశంపై ఈనెల 10న సాక్షిలో 'పైపై పూత.. నిధుల మేత' శీర్షికన కథనం వెలువడింది. దీనిపై కలెక్టర్ నాగలక్ష్మి అదేరోజున స్పందించారు. మరమ్మతు పనుల విషయంలో ఏం జరుగుతోందని ఆరా తీశారు. పీడీ కార్యాలయంలో పలు రకాల పనులకు రూ.12లక్షలతో ప్రతిపాదించారు. కానీ ప్రధాన రహదారి వైపు మాత్రం కాంపౌండ్ వాల్ నిర్మించి, మిగతా వాటికి పైపై పూతలు పూశారు. రంగులు వేసి చేతులు దులుపుకున్నారు. వాస్తవానికి పనుల ప్రతిపాదనలో మహిళా ఉద్యోగులకు టాయిలెట్, విద్యుత్ వైరింగ్, వర్షాకాలంలో భవనం లీకేజీ కాకుండా ఫ్లోరింగ్ నిర్మాణం చేపట్టాలని పొందుపరిచారు. కానీ కాంట్రాక్టర్‌తో ఓ కీలక అధికారి కుమ్మక్కై నిధులు పక్కదారి పట్టించేందుకు ప్రతిపాదనల్లో ఉన్న పలు పనులను విస్మరించారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రూ.5 లక్షలకు పైగా నిధులు దారి మళ్లాయనే ఆరోపణలు వస్తున్నాయి.

'స్పందన'లో 150 అర్జీలు



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టరేట్ ఉద్యోగి

అనంతపురం అర్బన్: ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో కోడ్ అమలవుతోంది. ఈ నేపథ్యంలో కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే 'స్పందన' కార్యక్రమాన్ని రద్దు చేశారు. విషయం తెలియని చాలామంది తమ సమస్యలు విన్నవించుకునేందుకు సోమవారం కలెక్టరేట్‌కు వచ్చారు. దీంతో వారి అర్జీలు స్వీకరించేందుకు కలెక్టరేట్ ఆవరణలో ప్రధాన ద్వారం సమీపాన ప్రత్యేకంగా కౌంటర్ ఏర్పాటు చేశారు. ఒక ఉద్యోగిని అక్కడ నియమించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్రజల నుంచి 150 అర్జీలు అందాయి.

ఇంటర్ తర్వాత 'దశ- దిశ'పై నేడు అవగాహన సదస్సు

అనంతపురం: విద్యార్థి దశలో ఇంటర్మీడియెట్ దశ చాలా కీలకం. ఇంటర్మీడియెట్ తర్వాత విద్యార్థి ఎంచుకునే కోర్సు ఆధారంగా అవకాశాలు ఆహ్వానం పలుకుతాయి. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యతో పాటు నైపుణ్యత సాధిస్తేనే ఆయా రంగాల్లో రాణించేందుకు ఆస్కారం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇంజినీరింగ్ విద్యలో అవకాశాలపై 'దశ- దిశ'పై అవగాహన కల్పించేందుకు 'సాక్షి', కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ సంయుక్తంగా సదస్సు నిర్వహించనున్నాయి. అనంతపురంలోని బస్టాండు ఎదురుగా ఉన్న శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సదస్సు జరుగుతుంది. ఇంజినీరింగ్ తర్వాత వచ్చే అవకాశాలు, లక్ష్యాల సాధన, సాంకేతిక పరిజ్ఞానం తదితర అంశాలపై వివరించనున్నారు. పూర్తి వివరాలకు 83410 05466 నంబరులో సంప్రదించవచ్చు.

'సిప్'కు దరఖాస్తు చేసుకోండి

అనంతపురం: యూనిసెఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సిప్ (స్కూల్ ఇన్నొవేషన్ ప్రోగ్రామ్) కార్యక్రమానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని డీఈఓ ఎం.సాయిరాం కోరారు. ప్రాథమికోన్నత పాఠశాలలోనూ, ఉన్నత పాఠశాలలోనూ 8వ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థీ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు.

క్యాంపస్ ప్లేస్‌మెంట్స్, పరిశోధనలకు స్వర్గధామంలా కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం



ఇంజనీరింగ్ ట్రెండ్ మారింది ... సాంకేతిక విద్య అనేది కేవలం ఉద్యోగం కోసం మాత్రమే కాదు... తమలోని ప్రతిభను ప్రపంచానికి చాటి అత్యున్నత స్థానాలకు చేరుకోవాలనే ఆలోచన విద్యార్థుల్లో నాటుకుపోయింది. తమలోని సృజనాత్మకతను తెలియచేసేందుకు విద్యార్థులు పోటీ పడుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం తమ పిల్లల ఆశలు, ఆశయాలకు వెన్నుదన్నుగా ఉంటూ ప్రోత్సహిస్తున్నారు. మరోవైపు యావత్ ప్రపంచం సాంకేతికంగా శరవేగంగా దూసుకెళ్తోంది.

అన్ని రంగాల్లో సాంకేతిక విజ్ఞానాన్ని అనుసంధానం చేయ టంతో ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉన్నత ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. ఉన్నత సాంకేతిక విలువలు, సృజనాత్మకత, నైపుణ్యం, కమ్యూనికేషన్ సామర్థ్యం ఉన్న విద్యార్థులకు అత్యధిక ప్యాకేజీలు ఇచ్చి ప్లేసిమెంట్స్ ఇచ్చేందుకు ఏమాత్రం సంశయించటం లేదు. ఆటువంటి విద్యార్థులకు ప్రీ క్యాంపస్ ప్లేసిమెంట్స్ ఆఫర్స్ ఇచ్చి, ఇంటర్న్‌షిప్ ద్వారా శిక్షణ ఇచ్చి వారి కంపెనీలలోకి ఆహ్వానిస్తున్నాయి. ఒక్క సాఫ్ట్ వేర్ రంగంలోనే కాకుండా అన్ని కార్పొరేట్ కంపెనీలు ఈ తరహా విధానాన్ని అవలంబిస్తుండటంతో ఇంజనీరింగ్ విద్య నూతన ఒరవడితో పరుగులెడుతోంది.

క్యాంపస్ ప్లేసిమెంట్స్, పరిశోధనలకు స్వర్గధామంలా 'కె ఎల్' విద్యా విధానం...


ఇంటర్ తరువాత ఇంజనీరింగ్ విద్య ద్వారా తమ పిల్లలకు ఉజ్వల భవిష్యత్ ఉండాలని తల్లిదండ్రులు ఆశిస్తారు. అయితే ఇంజనీరింగ్ పూర్తి చేస్తేనే విద్యార్థులకు అత్యుత్తమ అవకాశాలు రావు. వేగంగా మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆకళింపు చేసుకోవటంతో పాటు తమ మేధస్సును, నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ నాయకత్వ సామర్థ్యాన్ని అలవర్చుకోవాలి. అన్ని రంగాల్లో నైపుణ్యంతో పాటు నిష్ణాతులైన విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ కంపెనీలలో మెరుగ్గా రాణించి అత్యున్నత స్థాయికి చేరుకుంటారు. ఇదే ప్రధాన లక్ష్యంతో కె ఎల్ విద్యా సంస్థ పటిష్టమైన విద్యా విధానాన్ని, ప్రణాళికను అమలుచేస్తోంది. ఇంజనీరింగ్ విద్యలో చేరిన విద్యార్థులకు మొదటి సంవత్సరం నుంచే కమ్యూనికేషన్ సామర్థ్యం, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకునేలా ప్రత్యేక శిక్షణ ఇస్తుంది. ప్రముఖ కార్పొరేట్ కంపెనీల ఆధ్వర్యంలో సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తుంది. మొదటి సంవత్సరంలో ఇంజనీరింగ్ లో ఏ బ్రాంచి ఎంచుకున్నా అందరికీ ఒకే రకమైన విద్యా బోధన జరుగుతుంది. తద్వారా ఇంటర్ తరువాత ఇంజనీరింగ్ కోర్సుల కోసం వచ్చే విద్యార్థులకు బోధనాంశాలపై పూర్తి అవగాహన కలగటంతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానంపై కూడా మెళకువలు తెలుస్తాయి. ఏ ఇంజనీరింగ్ బ్రాంచి ఎంచుకున్నా కంప్యూటర్ పరిజ్ఞానంపై అవగాహన కలిగి ఉండటంతో క్షేత్ర స్థాయిలో సాంకేతికతను ఎంత వరకు వినియోగించవచ్చనే విషయంపై వారికి స్పష్టమైన అవగాహన ఏర్పడుతుంది. రెండవ సంవత్సరం నుంచి విద్యార్థులు వారు ఎంచుకున్న బ్రాంచితో పాటు ఏ బ్రాంచికి చెందిన ప్రత్యేక సబ్జెక్ట్స్ ఎంచుకోవచ్చు. విద్యార్థులకు పూర్తి స్థాయిలో అనువైన, సౌలభ్యకరమైన విద్యా విధానం కె ఎల్ విద్యా సంస్థలో అందుబాటులో ఉంటుంది. ఇంజనీరింగ్ విద్యలో మూడవ, నాల్గవ సంవత్సరాలు అత్యంత ప్రధానమైనవి. ఈ రెండు సంవత్సరాల కాలంలో విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందిస్తూ క్యాంపస్ రిక్రూట్మెంట్ శిక్షణతో పాటు ప్రముఖ కంపెనీలలో 6 నెలల పాటు వేతనంతో కూడిన ఇంటర్న్‌షిప్ శిక్షణ ఉంటుంది. వీటికి సమాంతరంగా క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ జరుగుతాయి. ఒక్కో విద్యార్థి మూడు, నాలుగు కంపెనీలకు సైతం ప్లేస్‌మెంట్స్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

KL ENGINEERING ENTRANCE ONLINE EXAM - 2023 (Phase - II) February 3rd Week

✆ 94903 61111 Apply now: www.kluniversity.in

- ఆధునిక సాంకేతిక విద్యా విధానంతో విద్యార్థుల ఆశయాలకు బాసటగా విద్యా ప్రణాళిక...
- విద్యార్థుల్లో నైపుణ్యం, సృజనాత్మకతను పెంపొందించే లక్ష్యంగా ' 43 వసంతాల ' కె ఎల్ విద్యా సంస్థ.

- అర్హులైన విద్యార్థులకు 100% క్యాంపస్ ప్లేస్‌మెంట్
- విద్యార్థులకు అనువైన విద్యావిధానం
- 1200 మంది అధ్యాపక బృందం, పి.హెచ్‌డి. పూర్తి చేసుకుని అనుభవజ్ఞులైన 650 మందికి పైగా ప్రొఫెసర్స్
- 100 ఎకరాల సువిశాలమైన, పచ్చదనంతో నిండిన ఆహ్లాదకరమైన క్యాంపస్
- విద్యార్థులకు అందుబాటులో ఇండోర్ స్టేడియం, క్రీడా మైదానాలు









పరిశోధనలతో శాస్త్రవేత్తలుగా ప్రతిభ కనబరచుకోవాలనుకునే విద్యార్థులకు సైతం కె ఎల్ విద్యా సంస్థ పూర్తి స్థాయిలో ప్రోత్సాహం అందిస్తుంది. సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ ఇన్ క్యూబేషన్ కేంద్రం ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనుకునే విద్యార్థులకు సాంకేతిక, ఆర్థిక సహకారాలను అందిస్తుంది. వీటన్నింటితో పాటు యూనివర్సిటీలో జరిగే పరిశోధనలు, పరిశోధనా కేంద్రాల గురించి తప్పనిసరిగా చెప్పుకోవాలి. ఇక్కడ నిరంతరం అనేక పరిశోధనలు జరుగుతూనే ఉంటాయి. భారత రక్షణ అభివృద్ధి సంస్థ - డి ఆర్ డి ఓ, ఇస్రో, భారత శాస్త్ర సాంకేతిక అభివృద్ధి సంస్థ వంటి ప్రతిష్టాత్మక కేంద్ర ప్రభుత్వ సంస్థలకు చెందిన పరిశోధనా ప్రాజెక్టులతో పాటు పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థలకు చెందిన పరిశోధనలు సైతం ఇక్కడ జరుగుతూ ఉంటాయి. ఈ పరిశోధనల్లో ప్రొఫెసర్లతో పాటు విద్యార్థులు కూడా పాల్గొంటారు. మైక్రోసాఫ్ట్, టి సి ఎస్, సిస్కో వంటి ప్రముఖ సాఫ్ట్ వేర్ సంస్థలకు చెందిన ఎక్సలెన్స్ కేంద్రాలు కూడా కె ఎల్ యూనివర్సిటీలో ఉన్నాయి. ఈ కేంద్రాలలో ఆయా కంపెనీలకు చెందిన సాఫ్ట్ వేర్ నిపుణులు విద్యార్థులకు శిక్షణ ఇస్తారు.



100 Crores Scholarships for merit students

PROUDLY ANNOUNCING 4,600+ PLACEMENT OFFERS IN-2022 ACADEMIC YEAR



KL విద్యా సంస్థ అందిస్తున్న కోర్సులు

ఇంజినీరింగ్ కోర్సులు

B.Tech with 50 Specialisations

- CSE (Computer Science Engineering)
- ECE (Electronics and Communication Engineering)
- EEE (Electrical and Electronics Engineering)
- ME (Mechanical Engineering)
- CIVIL Engineering
- BT (Bio Technology)
- IOT (Internet of Things)
- AI & DS (Artificial Intelligence and Data Sciences)
- CS & IT (Computer Science and Information Technology)

డిగ్రీ ప్రోగ్రామ్స్

- BBA • BBA - Business Analytics
- BBA - LSCM • BBA - CMA
- BBA - ACCA
- BBA - LLB • B.COM Honours
- B.COM Computers • B.Com ACCA
- B.Sc Forensic Science
- B.Sc Food Technology
- B.Sc Visual Communication
- BA Civil Service Orientation
- BCA • B.Pharma • B.Arch. • LLB

PG ప్రోగ్రామ్స్

- MBA • M.TECH • M.Sc - PCM
- MA - English • M.Sc - Finance & Control
- M.Pharmacy • Pharma - D
- MCA • LLM

FOR MORE DETAILS

ADVERTISEMENT

క్లుప్తంగా

మళ్లీ చిరుత వచ్చింది



మారెంపల్లి కాలనీ సమీపంలోని గుట్టపై కనిపిస్తున్న చిరుత

కళ్యాణదుర్గం: స్థానిక మారెంపల్లి సచివాలయ సమీపంలోని గుట్టపై సోమవారం సాయంత్రం ఓ చిరుత హల్‌చల్ చేసింది. గుట్టకు సమీపంలోని ఇళ్లపై కోతులు ఒక్కసారిగా గట్టిగా అరుస్తుండడంతో స్థానికులు మిద్దెలు ఎక్కి పరిశీలించారు. ఎదురుగా ఉన్న గుట్టపై చిరుతను గమనించి కోతులు అరుస్తుండడాన్ని గమనించి ఆందోళనకు గురయ్యారు. పట్టపగలే చిరుతలు జనావాసాల్లోకి చొరబడుతున్నా అటవీ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదంటూ ఈ సందర్భంగా స్థానికులు వాపోయారు.

నేడు చిన్నారులకు ఉచిత గుండె వైద్య శిబిరం

అనంతపురం సప్తగిరి సర్కిల్: ప్రభుత్వ సర్వజనాస్పత్రి, కిమ్స్ సవీరా ఆస్పత్రి సంయుక్తంగా సర్వజనాస్పత్రిలో మంగళవారం చిన్నారులకు ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నాయి. ఈ మేరకు చిన్నపిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ సుహాసిని సోమవారం తెలిపారు. సర్వజనాస్పత్రిలోని 'త్వరిత చికిత్స కేంద్రం (డీఈఐసీ)'లో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. అప్పుడే నవజాత శిశువుల మొదలు.. 18 ఏళ్ల వయస్సున్న పిల్లల వరకూ గుండె సంబంధిత వ్యాధులకు కిమ్స్ సవీరా వైద్య నిపుణుడు డాక్టర్ లింగస్వామి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు ఇవ్వనున్నారు. శస్త్రచికిత్సలు అవసరమైన వారిని గుర్తించి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నారు.

సేవాలాల్ జయంత్యుత్సవాలు ప్రారంభం

- భారీగా తరలి వచ్చిన సేవాలాల్ మాలధారులు





సేవాలాల్ మహారాజ్ మూలవిరాట్, జగదాంబ ఆలయంలో హోమం నిర్వహిస్తున్న అర్చకులు

గుత్తి రూరల్: మండలంలోని చెర్లోపల్లి గ్రామ పంచాయతీ సేవాగఢ్‌లో సంత్ సేవాలాల్ మహరాజ్ 284వ జయంతి ఉత్సవాలు సోమవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలను మాతా జగదాంబ ఆలయంలో హోమాలు, ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సేవాలాల్ ఆలయ ముఖద్వారం వద్ద పెద్ద ఎత్తున బారికేడ్లను ఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక వైద్య శిబిరం, ఫొటో ఎగ్జిబిషన్, మరుగుదొడ్ల వసతి, వసతి, ద్విచక్ర వాహనాలు, కార్ల పార్కింగ్ చేయడానికి స్థలాన్ని కేటాయించారు. విద్యుత్ సరఫరాలో అవాంతరాలు తలెత్తకుండా ఆ శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు మారుతీప్రసాద్ ఆధ్వర్యంలో అమ్మవారికి సుప్రభాత సేవలు, పంచామృతాభిషేకం, మహాగణపతి పూజ చేశారు. వజ్రకరూరు మండలం రూపానాయక్ తండాకు చెందిన సేవాలాల్ మాలధారులు పాదయాత్రగా తరలి వచ్చి ఇరుముడులు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ఏర్పాట్లను ఆలయ ట్రస్ట్ అధ్యక్షుడు జగన్నాథరావు, ఉపాధ్యక్షుడు కేశవనాయక్, కార్యదర్శులు అశ్వత్థనాయక్, రవీంద్రనాయక్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో బీజీఎస్ వ్యవస్థాపకుడు మహేష్ బంజారా, ఎస్‌కే.రామచంద్రనాయక్, ఎంపీడీఓ చిత్రా శ్రీనివాసులు, తహసీల్దార్ మహబూబ్‌బాషా, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మంజునాథ్, ఎస్‌ఐ శ్రీనివాసులు, గుంతకల్లు ఫైర్ అధికారి లింగమయ్య, వైద్య సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పరిటాల అండ చూసుకుని వేధిస్తున్నారు

- ఎస్పీ ఫక్కీరప్పకు బాధితుడి ఫిర్యాదు
- 'పోలీసు స్పందన'కు 76 వినతులు



స్పందనలో ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్పకు ఫిర్యాదు చేసేందుకు వచ్చి స్పృహ కోల్పోయిన ఆదిలక్ష్మి

అనంతపురం శ్రీకంఠంసర్కిల్: పరిటాల కుటుంబం అండ చూసుకుని తనపై టీడీపీ నేత వేధింపులకు పాల్పడుతున్నాడంటూ రాప్తాడు మండలం మరూరు గ్రామానికి చెందిన ఆశ కార్యకర్త ఆదిలక్ష్మి కన్నీటి పర్యంతమైంది. ఇదే అంశంపై సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్పను కలసి ఫిర్యాదు చేసింది. విషయాన్ని వివరిస్తుండగా ఆమె స్పృహ కోల్పోయింది. బాధితురాలు తెలిపిన మేరకు.. మరూరు గ్రామానికి చెందిన టీడీపీ నేత కదిరిప్ప తనకు చిన్న మామ అవుతాడని తెలిపింది. పూర్వీకుల నుంచి తమకు సంక్రమించాల్సిన భూమిని మామ కదిరప్ప, మరిది సుధాకర్ వారి పేర్లపై మార్చుకున్నారని వివరించారు. అవ్వ పేరు మీద ఉన్న భూమిని కూడా దక్కనివ్వకుండా వారి అధీనంలో ఉంచుకుని చీనీచెట్లు పెట్టారని పేర్కొన్నారు. ఈ సమస్యకు పరిష్కారం కోరుతూ రాప్తాడు తహసీల్దారుకు విన్నవించినా ఎలాంటి ఫలితం లేకుండా పోయిందని వాపోయింది. ఇటీవల గ్రామ పర్యటనకు వచ్చిన పరిటాల సునీతను కలసి సమస్య విన్నవించేందుకు ప్రయత్నిస్తే తన అనుచరుడైన కదిరప్పపై కేసులు పెడతావా? అంటూ మండిపడిందన్నారు. ఆ సమయంలో సునీతకు అడ్డు మాట్లాడడంతో ఆమె అనుచరులు కమ్మ మూర్తి, కమ్మ చంద్ర తరచూ ఫోన్‌లో బెదిరింపులకు పాల్పడుతున్నారని, డాక్యుమెంట్ రైటర్‌గా పనిచేస్తున్న కదిరప్ప అరాచకాల నుంచి తనకు రక్షణ కల్పించి, తన భూమిని తనకు ఇప్పించాలంటూ ఎస్పీని వేడుకున్నట్లు వివరించింది. కాగా, స్పందన కార్యక్రమానికి 76 వినతులు అందాయి. స్పందన కార్యక్రమం అనంతరం రికవరీ చేసిన సెల్‌ఫోన్లను సంబంధీకులకు ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప అందజేశారు. మొత్తం 95 ఫోన్లు రికవరీ కాగా, ఇందులో ఇతర రాష్ట్రాలు, ప్రాంతాలకు చెందిన వారికి ప్రొఫెషనల్ కొరియర్ ద్వారా ఉచితంగా డోర్ డెలివరీ కింద రెండు ఫోన్లు పంపారు.

హోరాహోరీగా వృషభాల బలప్రదర్శన

- విజేతగా నిలిచిన నంద్యాల జిల్లా వృషభాలు



రాతి దూలాన్ని లాగుతున్న వృషభాలు

గుంతకల్లు రూరల్: మండలంలోని వెంకటాంపల్లి కనుమల్లో వెలసిన పెద్ద కదిరిప్ప స్వామి రథోత్సవాన్ని పురస్కరించుకుని రెండో రోజు సోమవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి వృషభాల బలప్రదర్శన హోరాహోరీగా సాగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు కర్నూలు, కడప, అనంతపురం, నంద్యాల, బళ్లారి తదితర జిల్లాల నుంచి 10 జతల వృషభాలను రైతులు తీసుకువచ్చారు. నంద్యాల జిల్లా పెద్దకొట్టాలపల్లికి చెందిన రైతు బోరెడ్డి కేశవరెడ్డి వృషభాలు నిర్ణీత వ్యవధిలో రాతి దూలాన్ని 5,845 అడుగుల దూరం లాగి మొదటి స్థానంలో నిలిచాయి. గుత్తి మండలం వన్నేదొడ్డి రైతు మద్దిలేటి వృషభాలు 5,192 అడుగుల దూరం లాగి రెండో స్థానాన్ని, పెద్దవడుగూరు మండలం మేడిమాకులపల్లి రైతు తిరుపాలరెడ్డి వృషభాలు 4,725 అడుగుల దూరం లాగి మూడో స్థానాన్ని, పెద్దపప్పూరు మండలం సోమనపల్లి రైతు అంగట్ల ప్రసాదనాయుడు వృషభాలు 4,269 అడుగుల దూరం లాగి నాల్గో స్థానాన్ని, బళ్లారికి చెందిన రైతు రమేష్ వృషభాలు 4,120 అడుగుల దూరం లాగి ఐదో స్థానాన్ని, కర్నూలు జిల్లా జొన్నగిరి రైతు ఫక్కీరప్ప వృషభాలు 3,510 అడుగుల దూరం లాగి ఆరో స్థానాన్ని దక్కించుకున్నాయి. విజేత రైతులకు నగదు పురస్కారాలతో నిర్వాహకులు సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నేటి నుంచి రీజనల్ స్థాయి 'ఎస్పీఎల్'

అనంతపురం సప్తగిరి సర్కిల్: 'సాక్షి' మీడియా యాజమాన్యం ఆధ్వర్యంలో మంగళవారం నుంచి రెండు రోజుల పాటు అనంత క్రీడాగ్రామం వేదికగా రీజనల్ స్థాయి 'సాక్షి ప్రీమియర్ లీగ్' క్రికెట్ పోటీలు జరగనున్నాయి. రాయలసీమ రీజియన్ పరిధిలోని అనంతపురం, వైఎస్సార్, కర్నూలు, చిత్తూరు జిల్లాలకు చెందిన జట్లు ఈ టోర్నీలో తలపడనున్నాయి. అనంతపురం జిల్లా నుంచి సీనియర్ విభాగంలో ఆర్ట్స్ కళాశాల, జూనియర్ విభాగంలో ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్లు ప్రాతినిథ్యం వహించనున్నాయి. అలాగే వైఎస్సార్ జిల్లా నుంచి సీనియర్ విభాగంలో ఎస్‌కేఎస్‌సీ డిగ్రీ కళాశాల (ప్రొద్దుటూరు), జూనియర్ విభాగంలో శ్రీసాయి ఐటీఐ కళాశాల (కడప), తిరుపతి జిల్లా నుంచి సీనియర్, జూనియర్ విభాగాల్లో తిరుపతిలోని సీకామ్ డిగ్రీ, జూనియర్ కళాశాల జట్లు, కర్నూలు జిల్లా నుంచి సీనియర్ విభాగంలో రాయలసీమ యూనివర్సిటీ (కర్నూలు), జూనియర్ విభాగంలో ఈసీఐ ఐటీఐ కళాశాల (నంద్యాల) జట్లు పాల్గొననున్నాయి.

మ్యాచుల వివరాలు ఇలా..

- మంగళవారం ఉదయం 9 గంటలకు సీనియర్ విభాగంలో సీకాం డిగ్రీ కళాశాల (తిరుపతి), ఆర్ట్స్ కళాశాల (అనంతపురం) జట్లు తలపడనున్నాయి.
- ఉదయం 11 గంటలకు సీనియర్ విభాగంలో రాయలసీమ యూనివర్సిటీ (కర్నూలు), ఎస్‌కేఎస్‌సీ డిగ్రీ కళాశాల (ప్రొద్దుటూరు) జట్లు తలపడనున్నాయి.
- మధ్యాహ్నం 2 గంటలకు జూనియర్ విభాగంలో సీకాం జూనియర్ కళాశాల (తిరుపతి), ఈసీఐ ఐటీఐ కళాశాల (నంద్యాల) జట్ల మధ్య మ్యాచ్ జరుగనుంది.
- బుధవారం ఉదయం 9 గంటలకు జూనియర్ విభాగంలో జూనియర్ కళాశాల (ఆత్మకూరు), శ్రీసాయి ఐటీఐ కళాశాల (వైఎస్సార్ జిల్లా) జట్లు తలపడనున్నాయి.
- ఉదయం 11 గంటలకు సీనియర్ విభాగం ఫైనల్ మ్యాచ్, మధ్యాహ్నం 2 గంటలకు జూనియర్ విభాగం ఫైనల్ మ్యాచ్‌ను నిర్వహించనున్నారు.

జేసీపీఆర్‌తో పాటు అనుచరులపై కేసు నమోదు

పెద్దపప్పూరు: తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, డీఎస్పీ పీఎన్‌కే చైతన్య గురించి నిరాధార ఆరోపణలతో పాటు పెద్దపప్పూరు ఇసుక రీచ్‌కు గురించి అసత్యాలతో కూడిన కరపత్రాలు ముద్రించి పంపిణీ చేసిన జేసీ ప్రభాకర్‌రెడ్డి అనుచరులపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... జేసీ ప్రభాకర్‌రెడ్డి ప్రోద్బలంతో అతని అనుచరులు శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా నిరాధార ఆరోపణలతో కూడిన కరపత్రాలు ప్రజలకు పంపిణీ చేస్తుండగా.. స్థానికులు అడ్డుకున్నారు. అనంతరం పెద్దపప్పూరు ఎంపీపీ రామమూర్తి రెడ్డి ఫిర్యాదు చేయగా, జేసీ ప్రభాకర్‌రెడ్డితో పాటు అతని అనుచరులు నాగార్జున రెడ్డి, లోక్‌నాథ్‌రెడ్డి, పుల్లయ్య, రామకృష్ణలతో పాటు మరికొందరిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్‌ఐ ఖాజాహుస్సేన్ తెలిపారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారములలో

WANTED SALES BOYS & GIRLS
ప్రముఖ జ్యువెలరీ షాప్ నందు పనిచేయుటకు సేల్స్ బాయ్స్ & సేల్స్ గర్ల్స్ కావలెను
వర్క్ టైమింగ్స్ : 10-30 AM - 8-30 PM (లంచ్ బ్రేక్ 1 గంట)
జీతం: 10 నుండి 12 వేలు ఇవ్వబడును. అనంతపురము టౌన్ వారు మాత్రమే సంప్రదించండి.
అడ్రస్ : KJS సిద్ధార్థ & పెర్ల్స్ జ్యువెలర్స్, గాంధీ బజార్, ఓల్డ్‌టౌన్, అనంతపురము. Cell: 9440011394, 7569281888



సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

DISTANCE EDUCATION
■ కమల్‌సాయి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా UG కోర్సెస్ BA, B.Com, B.Sc., B.Li.Sc) & PG కోర్సెస్ (M.A., M.Com, M.Sc, MBA, M.Li.Sc) & Open 10th & Inter & B.Ed అడ్మిషన్స్, సప్తగిరి సర్కిల్, ATP. ఫోన్: 8328279245 [V-5634]

REAL ESTATE

PLOT FOR SALE
■ GMR COLONY, Alamuru Road, Anantapur. AHUDA approved open plots for sale. Cont: 9392183377, 9281024684, 9391756322. [A-409]
■ HIGHWAY COUNTY, Beside APS Warehousing Godowns, near SVIT, NH 44, AHUDA approved plots for sale. 9392183377, 9281024684, 9391756322. [A-410]
■ GREEN COUNTY, Rapthadu, NH 44, AHUDA approved open plots for sale. Cont: 9392183377, 9281024684, 9391756322. [A-411]
■ PLOT FOR SALE 7.2 Cents Near Shivalayam Lane, Chinmaya Nagar, Near JNTU College, Anantapur. Cont: 7386211565. [C-781392]

FOR SALE
■ CR HOMES 3BHK AHUDA Approved villas in premium gated community at Rachanapalli, Bellary Road, Anantapur. Celll : 9504811999, 9504812999 [A-405]

25 ఎకరాల తోట అమ్మబడును
■ గుత్తి టౌన్ కి 7 కి.మీ. చేరువలో... హైవేకి దగ్గరలో తారు రోడ్డు, 2 బోర్లు, కరెంట్ తో 25 ఎకరాల సపోటా తోట అమ్మబడును. ఫాంహౌస్ / లేఔట్‌కి అనుకూలం. సెల్ : 9553360547. [A-378]

SERVICES
■ హౌస్, ఫ్లాట్, ఓపెన్ ప్లాట్, ల్యాండ్, వ్యక్తిగత, వ్యవసాయ భూములపై అతి తక్కువ వడ్డీతో ఫైనాన్స్ ఇవ్వబడును. ఏజెంట్స్ కావలెను. ✆ 9988199941. [T-1752]

బంగారం కొనబడును
■ మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్ / ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును స్పాట్ క్యాష్ / షిఫ్టింగ్ (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డ్‌ట్రేడింగ్ కం. ఫోన్: 7382114647 [V-6064]

శ్రీకృష్ణ జ్యోతిష్యాలయం
■ జనార్ధన జోషి గారు మీ రెండు హస్త రేఖలు మరియు జాతకం పరీక్షించి సర్వ సమస్యలకి పరిష్కారం చూపెదరు. సెల్: 9908626148. [A-374]

CHANGE OF NAME
■ I, Mariyam D/o. Pathan Anvar Khan W/o. Akula Jameer Basha R/o. 1-28, Kamalapadu Post, Vajrakarur Mandal, Anantapur District, Andhra Pradesh - 515832 have changed my name to Patan Mariyam for all purposes. [UA-7398]

WANTED
■ మా ఆఫీస్‌లో వర్క్ చేయుటకు లేడి టెలికాలర్స్ కావలెను. Q : 10th, జీతం : 6,000 to 10,000 + ఇన్సెంటివ్స్, సెల్ :9133223529, 9666983886. [A-734013]
■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-781806]
■ OPPORTUNITY for MANAGERS with Good Pay in NATURALS SALON, Sai Nagar, Anantapur. Contact : 8096000222. [C-781380]
■ Marketing Executives, Receptionists with relevant experience for Real Estate Office at RACHANPALLI, Anantapur Susheela Reddy Constructions. 9504811999. [A-403]
■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉండి, పార్ట్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ ప్రతి రోజూ రూ. 500 నుండి రూ. 600 వరకు సంపాదించే అవకాశం. డైలీ పేమెంట్స్. సంప్ర : 9985782069. [A-734016]
■ అనంతపురం జిల్లాలో గల గ్రామీణ ప్రాంతాల వారికి మా కంపెనీలో 18 మంది స్త్రీ/పులకు ఉద్యోగాలు. జీతం : 14,000 + బోనస్ 5000 + రూమ్, ఫుడ్ ఫ్రీ (నో ఫీజు). అర్హత : 10th / డిగ్రీ (పాస్/ఫెయిల్). సాయినగర్, 8వ క్రాస్, అనంతపురం. సెల్. 9701864175. [A-7627]
■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520 [M-1190572]
■ Work from Home forex ట్రేడింగ్ కొరకు మార్కెటింగ్ చేయువారు & పార్టనర్స్ M/F కావలెను. Qly: B.Tech, Age: 25-40yr. మంచి ఆదాయం సంప్ర: 7416404028 [H-793364]
■ ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ మరియు ఫైనాన్స్ అండ్ చిట్ ఫండ్ కంపెనీలలో పనిచేయుటకు అకౌంటెంట్స్, సూపర్‌వైజర్స్, రికవరీ ఏజెంట్స్ అర్జెంటుగా కావలెను.జీతం:22000 ఆపై న,రూం+భోజనం ఫ్రీ. ఫోన్ : 9985784184 [H-778962]

ప్రకటన గోరంత ! స్పందన కొండంత !!
అద్దెకు | అమ్మకం | రియల్ ఎస్టేట్ | ఫర్నీచర్ | ఆటోమొబైల్ | కంప్యూటర్స్ | సర్వీసెస్ | కావలెను
4 లైన్లు రూ. 270/-
అదనపు లైను రూ. 60/- (GST 5% అదనం)
ప్రతి 3 ప్రకటనలకు 1 ప్రకటన ఉచితం
ANANTHAPURAMU : 9010567770, 9492288307, 9010588846, 9243295650
DHARMAVARAM : 9912220726, 9912220727
HINDUPUR : 9912220723, 9705346587
GUNTAKAL : 9010223701
TADIPATRI : 9912220722
MADAKASIRA : 9010200238
KADIRI : 9010593486
RAYADURG : 9010470185

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మాటల్లో చెప్పలేని అనుభూతి

సందర్భం | **నేడు 'వాలెంటైన్స్ డే'**

అనంతపురం కల్చరల్: ప్రేమ ఓ అనిర్వచనీయమైన అనుభూతి.. మాటలకు అందని మధుర భావన. రెండక్షరాలనే కాదు రెండు హృదయాలనూ ఏకం చేయగల మహత్తర సాధనం. అంతటి గొప్ప ప్రేమను చాటి చెప్పే 'వాలెంటైన్స్ డే' రానే వచ్చింది. మంగళవారం ప్రేమికుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకునేందుకు అనంత యువత సిద్ధమైంది.

ప్రేమికులకు ప్రత్యేకం.. : ఏటా ఫిబ్రవరి 14న జరుపుకునే వాలెంటైన్స్ డేకు ఏటేటా ఆదరాభిమానాలు పెరిగిపోతున్నాయి. దీని వెనక ఆసక్తికరమైన కథ ఒకటుంది.. రోమన్లు మునుపెన్నడో జరుపుకున్న శుద్ధీకరణ పండుగ కాస్తా ఇలా రూపాంతరం చెందినట్లుగా చరిత్ర చెబుతోంది. మగవాళ్లు ఆడవారికి ఎరుపు రంగుతో తయారు చేసిన గ్రీటింగ్స్, ఇతర కానుకలు పంపేవారు. భర్తలు భార్యలకు, బడిపిల్లలు తమకిష్టమైన టీచర్లకు బహుమతులివ్వడం పాశ్చాత్యులకు పరిపాటి. ఈ క్రమంలోనే ప్రేమ కోసం ప్రాణాలర్పించిన వాలెంటైన్ అనే ప్రేమికుడి స్మృత్యర్థం ప్రతి ఏటా ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవాన్ని జరుపుకునేవారు.

'సత్య'మైన ప్రేమకు ప్రతీక : బతికుండగానే భార్యను పట్టించుకోకుండా, నిర్లక్ష్యంగా ఉండే అనేక మందికి స్వచ్ఛమైన ప్రేమకు ప్రతీకగా కనపడే సీనియర్ కవి రాధేయ ఆదర్శప్రాయుడు. ఆయన భార్య సత్యాదేవి చనిపోయి ఏళ్లు గడుస్తున్నా ఆమె పట్ల ప్రేమానురాగాలను అనేక రూపాలలో ప్రదర్శిస్తున్నారు. కలగా కరిగిపోయిన భార్యను సజీవంగా చూసుకునే అవకాశం లేకపోయినా ఎన్నో వ్యయప్రయాసలకోర్చి అచ్చుగుద్దినట్టున్న ఆమె ప్రతిమను తయారు చేయించుకుని మధుర స్మృతులను పదిలంగా దాచుకున్నారు. అనారోగ్యంతో ఉన్నప్పుడు ఇతరుల తోడు ఆశించకుండా సొంతంగా సపర్యలు చేసినా ఆమె అతనికి అందనంత సుదూరంగా వెళ్లిపోయింది. ఏళ్లు గడుస్తున్నా తరగని ప్రేమతో వారంలో ఒకరోజు ఆమె సమాధి వద్ద గడపడానికి నిశ్చయించుకుని నేటికి అదే పాటిస్తున్నారు. భార్య జ్ఞాపకాలను వియోగ కావ్యంగా ఆయన రచించిన 'సత్యారాధేయం' భార్యభర్తల అనురాగానికి నిదర్శనంగా నిలచింది. యువ కవులను ప్రోత్సహించేందుకు కోసం ఉమ్మడిశెట్టి సాహితీ పురస్కారం గత 35 ఏళ్లగా అందిస్తున్నారు.



భార్యపై ప్రేమకు గుర్తుగా తెచ్చిన రచయిత రాధేయ రచించిన పుస్తకం

పోలింగ్ కేంద్రాల ఎంపిక

- పట్టభద్ర ఎమ్మెల్సీకి 386 కేంద్రాలు
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 175 కేంద్రాలు



కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్

అనంతపురం అర్బన్: పశ్చిమ రాయలసీమ పట్టభద్ర, ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలను ఎంపిక చేశారు. పట్టభద్ర నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు 386 పోలింగ్ కేంద్రాలను, ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు 175 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి అనుమతి మంజూరు చేశారు. పోలింగ్ కేంద్రాల నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పన పనులను సంబంధిత నోడల్ బృందం పర్యవేక్షిస్తుంది.

ప్రచార ప్రకటనలపై ఎంసీఎంసీ దృష్టి
పశ్చిమ రాయలసీమ పట్టభద్ర, ఉపాధ్యాయ, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ)ని జిల్లా ఎన్నికల అధికారి నియమించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో ఇచ్చే ప్రకటనలపై ఎంసీఎంసీ ప్రత్యేక దృష్టి పెడుతుంది. ప్రతిరోజు కమిటీ సభ్యులు సమావేశమై ప్రసారమాధ్యమాల్లో వచ్చే ప్రకటనలను పరిశీలిస్తారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషియల్ మీడియాల్లో ముద్రించే, ప్రసారం చేసే పెయిడ్ న్యూస్ (ఆర్టికల్స్)ను పర్యవేక్షిస్తుంది. అంతే కాకుండా ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలకు సర్టిఫికేషన్ (ధ్రువీకరణ) ప్రక్రియను ఈ కమిటీ నిర్వర్తిస్తుంది. ప్రకటనలకు 48 గంటల్లో సర్టిఫికేషన్ ఇస్తుంది.

ఎంసీఎంసీ కమిటీ ఇదే..
ఎంసీఎంసీ (మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ)కి జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ చైర్మన్‌గా ఉంటారు. నోడల్ అధికారిగా డీఆర్వో గాయత్రీదేవి, మెంబర్ సెక్రటరీగా జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి పి.రమేశ్ వ్యవహరిస్తారు. సభ్యులుగా కలెక్టరేట్ ఈ–సెక్షన్ సూపరింటెండెంట్ హరికుమార్, ప్రింట్ మీడియా నుంచి హిందూ జర్నలిస్ట్ ఎస్.రమేశ్, హన్స్ ఇండియా జర్నలిస్ట్ ఆర్.పి.బెంజిమెన్, ఆల్ ఇండియా రేడియో సీనియర్ అనౌన్సర్ జె.శ్యాంసుందర్ ఉంటారు.

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలు		
జిల్లా	పట్టభద్ర	ఉపాధ్యాయ
కర్నూలు	74	27
నంద్యాల	60	30
అనంతపురం	83	33
శ్రీ సత్యసాయి	54	32
వైఎస్సార్	93	38
అన్నమయ్య	22	15
మొత్తం	386	175

ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై నిఘా
పశ్చిమ రాయలసీమ పట్టభద్ర, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల క్రమంలో జిల్లాలో ప్రవర్తనా నియమావళి (కోడ్) అమలులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రవర్తనా నియమావళిపై ఎంసీసీ (మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్) కమిటీ నిఘా పెట్టింది. కోడ్ ఉల్లంఘన ఫిర్యాదుల స్వీకరణకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఫిర్యాదులను వాట్సాప్, జి.మెయిల్ ద్వారానూ పంపించేందుకు అవకాశం కల్పించారు.

ఫిర్యాదులు పంపవచ్చు...
ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 08554-220009 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదులు చెప్పవచ్చు. 98499 09062 నంబర్‌కు వాట్సాప్ ద్వారా ఫిర్యాదులు పంపవచ్చు. ఆన్‌లైన్‌లో nodelofficerMCCatp.gmail.com కు ఫిర్యాదులు పంపవచ్చు.

పకడ్బందీగా ప్రాక్టికల్స్



మాట్లాడుతున్న ఇంటర్మీడియట్ ఆర్జేడీ రవి

అనంతపురం: ప్రాక్టికల్స్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధ్యాపకులను ఇంటర్మీడియట్ విద్య ఆర్జేడీ రవి ఆదేశించారు. జిల్లాలో సోమవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులను ఆరా తీశారు. త్వరలో నిర్వహించబోయే ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్, ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్ పరీక్షల నిర్వహణకు సంబంధించి నిర్వహిస్తున్న జూనియర్ లెక్చరర్ల శిక్షణా కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఇంటర్మీడియట్ ప్రశ్నపత్రాలను భద్రపరచడానికి వీలుగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్‌రూంలను పరిశీలించారు. జూనియర్ కళాశాలల్లో నిర్వహిస్తున్న మనబడి–నాడు–నేడు కార్యక్రమాన్ని పరిశీలించారు.

నారాయణ విద్యా సంస్థలపై చర్య తీసుకోండి
నారాయణ విద్యా సంస్థల్లో యథేచ్ఛగా ఫీజుల దోపిడీ జరుగుతున్నప్పటికీ చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించడం సరికాదని ఆర్జేడీ రవికి ఓపీ విద్యార్థి సంఘం నాయకులు సూచించారు. ఈ మేరకు రవిని కలసి వినతి పత్రం అందజేశారు. అధిక ఫీజులు చెల్లించలేక విద్యార్థులు మనస్థాపంతో ఆత్మహత్యాయత్నం చేస్తున్నారని, అయినా చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తుండడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఓపీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్రా జయవర్ధన్ రెడ్డి, ఓబులరెడ్డి, మారుతి, హేమంత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే అనంతపురం నగరంలో నిర్వహిస్తున్న నారాయణ జూనియర్ కళాశాలను సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేస్తూ ఆర్జేడీకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుళ్లాయిస్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, ఏపీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మద్యం కోసం డబ్బు ఇవ్వలేదని ఇల్లాలి హత్య

విడపనకల్లు: మద్యం తాగేందుకు డబ్బు ఇవ్వలేదన్న కక్షతో కట్టుకున్న భార్యనే హతమార్చాడు ఓ దుర్మార్గుడు. పోలీసులు తెలిపిన మేరకు.. విడపనకల్లుకు చెందిన కుమ్మరి సుంకన్న, రంగమ్మ దంపతులు. మద్యానికి బానిసైన సుంకన్న పనీపాట చేయకుండా జులాయిగా తిరగేవాడు. ఈ క్రమంలో మద్యం కొనుగోలుకు డబ్బు కావాలంటూ తరచూ భార్యను వేధించేవాడు. ఆదివారం రాత్రి మద్యం మత్తులో ఇంటికి చేరుకున్న సుంకన్న.. మళ్లీ మద్యం తాగేందుకు తనకు డబ్బు కావాలంటూ భార్య రంగమ్మ (55)తో గొడవ పెట్టుకున్నాడు. తన వద్ద డబ్బు లేదని, రోజూ తాగి వస్తే కుటుంబపోషణ ఎలా అంటూ ఆమె భర్తను వారించే ప్రయత్నం చేసింది. దీంతో పక్కనే ఉన్న కత్తితో రంగమ్మపై సుంకన్న దాడి చేశాడు. ఘటనలో తీవ్రంగా గాయపడిన రంగమ్మను కుటుంబసభ్యులు వెంటనే అనంతపురంలోని సర్వజనాస్పత్రికి తరలించారు.. చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. ఘటనపై హతురాలి కుమారుడు రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

శివరాత్రికి 1,089 బస్సులు

అనంతపురం క్రైం: మహాశివరాత్రిని పురస్కరించుకుని కడప జోన్ పరిధిలోని అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లా, కర్నూలు, నంద్యాల, వైఎస్సార్, అన్నమయ్య జిల్లాల్లోని అన్ని శైవక్షేత్రాలకు 1,089 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ మాల్యవంతం మంజుల తెలిపారు. సోమవారం అనంతపురంలోని తన కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 18న అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి శ్రీశైలం, పాలతల(తాడిపత్రి), లేపాక్షి, తిమ్మమ్మ మర్రిమ్మాను, హేమావతికు 120 బస్సులు, కర్నూలు, నంద్యాల నుంచి శ్రీశైలం, సంగమేశ్వరం, రుద్రకోడు, మహానంది, ఓంకారం, యాగంటి, జగన్నాథగట్టు, గురజాల, బ్రహ్మగుండం ప్రాంతాలకు 487 బస్సులు, వైఎస్సార్, అన్నమయ్య జిల్లాల నుంచి శ్రీశైలం, పొలతల, నిత్యపూజకోన, లంకమల్ల, బ్రహ్మంగారిమఠం, ఏదేవలాలు, సంగమేశ్వరం, కన్యాతీర్థం, ఆలూరికోనకు 482 బస్సులు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రయాణికుల నుంచి ఎలాంటి అదనపు చార్జీ వసూలు చేయడం లేదన్నారు. శ్రీశైలంలో దైవ దర్శనానికి సంబంధించి ఏపీఎస్ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్‌లో ముందస్తు బుకింగ్ సౌకర్యాన్ని కల్పించినట్లు పేర్కొన్నారు.

కర్ణాటక అక్రమ ప్రాజెక్టులతో ఏపీకి తీరని నష్టం

కళ్యాణదుర్గం రూరల్: కర్ణాటకలో నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టులతో ఏపీకి తీరని నష్టం జరుగుతుందని, ముఖ్యంగా అనంతపురం జిల్లా ఎడారిగా మారే ప్రమాదం ఉందని సీపీఐ రాష్ట్ర రామకృష్ణ అన్నారు. నీటిపారుదల ప్రాజెక్టుల పర్యటనలో భాగంగా సోమవారం కళ్యాణదుర్గానికి చేరుకున్న సీపీఐ బృందం... ఒంటిమిద్ది గ్రామం వద్ద బీటీపీ కాలువను సందర్శించింది. కర్ణాటకలో అప్పర్‌భద్ర ప్రాజెక్టును అక్రమంగా నిర్మిస్తుండడంతో భవిష్యత్తులో తుంగభద్ర జలాలు అనంతపురం, కర్నూలు జిల్లాకు అందే అవకాశం లేదని ఈ సందర్భంగా వారు ఆందోళన వ్యక్తం చేశారు. అప్పర్ భద్ర ప్రాజెక్టుపై ఉన్న చిత్తశుద్ధి పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వానికి లేదని మండిపడ్డారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఓబులేసు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈశ్వరయ్య, వనజాక్షి, రామచంద్ర, జిల్లా కార్యదర్శి జాఫర్, నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అటెండర్‌పై సస్పెన్షన్ వేటు

గుంతకల్లు రూరల్: ఉద్యోగం ఇప్పిస్తానంటూ ఓ మహిళ వద్ద నుంచి రూ.2లక్షలు తీసుకున్న అంశంలో విచారణ ఎదుర్కొంటున్న గుంతకల్లు తహసీల్దార్ కార్యాలయ అటెండర్ తిప్పేస్వామిపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు సోమవారం కలెక్టర్ నుంచి ఉత్తర్వులు జారీ అయినట్లు తహసీల్దార్ రాము తెలిపారు.

క్లుప్తంగా

రేపు సర్వసభ్య సమావేశం

ఆత్మకూరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ విజయ్ ప్రసాద్ సోమవారం తెలిపారు. ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు ప్రతి ఒక్కరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు.

ఈ క్రాప్ బుకింగ్ త్వరగతిన పూర్తి చేయండి



మరూరులో జరుగుతున్న ఈ- క్రాప్ బుకింగ్‌ను పరిశీలిస్తున్న ఏఓ శుభకర్

రాప్తాడు: రబీలో బోరుబావుల కింద పంటలు సాగు చేసిన రైతుల వివరాలను ఈ క్రాప్ ద్వారా నమోదు చేసుకోవాలని ఏఓ ఏఓ శుభకర్ సూచించారు. సోమవారం ఆయన మండలంలోని మరూరులో జరుగుతున్న ఈ క్రాప్ బుకింగ్ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో వీహెచ్ఏ హర్ష, వీఏఏ గౌష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో పేదలకు ఇళ్ల పట్టాలు



ననసకోటలో ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

కనగానపల్లి (రామగిరి): రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సహకారంతో రామగిరి మండలం ననసకోట లో పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేసినట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్ తెలిపారు. సోమవారం స్థానిక ఎస్సీ కాలనీలో పట్టాలు పొందిన లబ్ధిదారులతో కలసి మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. వారు మాట్లాడుతూ ననసకోట గ్రామంలోని ఎస్సీ కాలనీవాసులు సొంత ఇళ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో టీడీపీ నాయకులు ఓట్లు వేయించుకొని మోసం చేశారన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి పేదలందరికీ ఇంటి పట్టాలు ఇప్పించి, ఆర్డీటీ సహకారంలో ఇళ్లు నిర్మించి ఇస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కర్రెన్న, జెడ్పీటీసీ సభ్యుడు నాగార్జున, ముత్యాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ ముత్యాలు, సింగిల్ విండో అధ్యక్షుడు హెచ్‌ఎస్ ముత్యాలు, నాయకులు ఆదిరెడ్డి, జేష్ఠ రామయ్య, మోహన్, రామాంజి, తదితరులు పాల్గొన్నారు.

'గరీబ్ కా దర్ద్' సేవలు ఎనలేనివి

అనంతపురం సప్తగిరి సర్కిల్: పేదలను ఆదుకోవడంలో గరీబ్ కా దర్ద్ ట్రస్ట్ చేస్తున్న సేవలు హర్షణీయమని నగర మేయర్ వసీం అన్నారు. స్థానిక ఆజాద్ నగర్‌లో ఐదుగురు ముస్లిం మైనార్టీల వివాహాలకు షాదీ తోఫా నిత్యావసర సరుకులు అందించారు. మేయర్ మాట్లాడుతూ పేదలకు అండగా నిలవడం దైవ కార్యమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఇసాక్, నాయకులు ఖాదర్, గరీబ్ కా దర్ద్ ట్రస్ట్ సభ్యులు జిలాన్, మసూద్, సాదిక్, మౌలానా అబ్దుల్ పాల్గొన్నారు.

శంభో శంకరా.. బుగ్గరామలింగేశ్వరా!

తాడిపత్రి టౌన్: దక్షిణ కాశీగా పిలువబడే ప్రాచీన ప్రసిద్ధ బుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం పార్వతీ సమేత శ్రీ బుగ్గ రామలింగేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. కైలాస వాస .. శంభోశంకర.. ఓం నమ శివాయ అంటూ ఆలయ అర్చకులు ఆగమ శైవాగమ శాస్త్రోక్తంగా అంకురార్పణ చేశారు. సోమవారం నుంచి ఈనెల 23 వరకు 11 రోజులపాటు రోజుకో అలంకరణలో పార్వతీ దేవి సమేత బుగ్గరామలింగేశ్వరస్వామి భక్తులకు దర్శనమివ్వనున్నారు.

శేష వాహనంపై ఊరేగిన దేవదేవుడు

- మహాశివుడి బ్రహ్మోత్సవాల్లో పోటెత్తిన భక్తజనం

అనంతపురం కల్చరల్: నగరంలోని మొదటిరోడ్డులో కొలువైన కాశీవిశ్వేశ్వర కోదండరామాలయం భక్తులతో పోటెత్తింది. కాశీవిశ్వేరుడి బ్రహ్మోత్సవాల్లో మహాశివుడికి ప్రీతికరమైన సోమవారం కావడంతో ఉదయం నుంచి రాత్రి వరకు సందడిగా సాగింది. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమైన పూజోత్సవాలు మహాన్యాసం, ఏకవార రుద్రాభిషేకం, దీక్షాహోమం, బలిహరణం మహామంగళ హారతి తదితర కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. అనంతరం తీర్థప్రసాద వినియోగం జరిగింది. ఆలయ ఈవో సుధారాణి, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

గురుకృప కళానీరాజనం :

సాయంత్రం ప్రదోషకాల పూజల తర్వాత సాగిన వాహన సేవలు నయనానందకరంగా సాగాయి. విద్యుత్‌దీప కాంతుల మధ్య సర్వాంగ శోభితంగా అలంకరించిన శేష వాహనంపై స్వామిని ఊరేగించారు. స్థానిక మొదటిరోడ్డు నుంచి రెండోరోడ్డు, మూడోరోడ్డు మీదుగా ఆలయానికి చేరుకున్న నగరోత్సవంలో కళాకారులు ప్రాచీన కళారూపాల ప్రదర్శనలు, అర్చక పురోహితులు వేదమంత్రాల నడుమ స్వామివారు నగర వీధుల్లో ఊరేగుతూ దర్శనమిచ్చారు. ఆలయంలో సాగుతున్న సాంస్కృతిక సంబరాల్లో శ్రీగురుకృప నృత్యకళానికేతన్ నాటాచార్యులు పట్నం శివప్రసాద్ శిష్యబృందాల శాస్త్రీయ నాట్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. శివసంకీర్తనలతో స్వామికి కళానీరాజనాలర్పించారు.

నేత్రపర్వంగా శత సహస్రపార్థివ లింగార్చన

అనంతపురం కల్చరల్: మాఘమాసంలో వచ్చిన సోమవారాన్ని పురస్కరించుకొని సాయి ట్రస్టు ఆధ్వర్యంలో స్థానిక తపోవనంలోని జగదీశ్వరాలయంలో శతసహస్ర పార్థివ లింగార్చన కనుల పండువగా జరిగింది. వేదపండితులు బాలాజీ శర్మ, సురేష్ శర్మ బృందాలు రుద్రం, చమకం, వేద మంత్రాలు పఠిస్తూ లింగార్చన చేశారు. దత్తపీఠం స్వామి విద్యాన్రుసింహభారతి, చిన్మయా మిషన్ జిల్లా ఇన్‌చార్జి స్వామి ఆత్మవిదానంద సరస్వతి, ట్రస్టు నిర్వాహకులు విజయ్‌కుమార్ మాట్లాడారు. జిల్లాలోనే తొలిసారి పార్థివ లింగానికి లక్షసార్లు వివిధ రకాల పూలతో, పవిత్ర నదీజలాలతో సాగిన సామూహిక అర్చనలో ప్రతివారు భాగస్వాములను చేయించామన్నారు.



నృత్య ప్రదర్శనలు



తపోవనం శివాలయంలో శతసహస్ర లింగార్చన



ప్రత్యేక అలంకరణలో స్వామివారు



తపోవనంలో శివాలయంలోని పూజలు చేస్తున్న భక్తులు



పదివేల శివలింగాలతో అలంకరణ



మొదటిరోడ్డులో ఊరేగింపుగా వెళ్తున్న స్వామివారు

తల్లీపిల్లల అదృశ్యంపై ఫిర్యాదు

అనంతపురం శ్రీకంఠంసర్కిల్: నగర పరిధిలోని రజక నగర్‌కు చెందిన ఆదిలక్ష్మి తన పిల్లలతో కలిసి ఇంటినుంచి వెళ్లిపోయిందని కుటుంబ సభ్యులు త్రీటౌన్ పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు. త్రీటౌన్ సీఐ కత్తి శ్రీనివాసులు తెలిపిన వివరాల మేరకు.. రజక నగర్‌కు చెందిన ఆదిలక్ష్మిని ఆర్‌కేనగర్‌కు చెందిన సురేష్‌కు ఇచ్చి 2014లో వివాహం జరిపించారు. వీరికి ముగ్గురు సంతానం. ఆదిలక్ష్మి ఆరు నెలల క్రితం భర్తతో గొడవ పడి పుట్టినింటికి వచ్చింది. కాపురానికి రావాలని అత్తింటివారు ఒత్తిడి తెస్తుండడంతో పుట్టినింటివారు నచ్చజెప్పారు. దీంతో మనస్థాపం చెందిన ఆదిలక్ష్మి తన పిల్లలతో కలిసి ఇంటినుంచి వెళ్లిపోయింది. విషయం తెలుసుకున్న ఇరు కుటుంబాల సభ్యులు త్రీటౌన్ పోలీసులను ఆశ్రయించారు.

రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో సత్తా



జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారిణి శ్రీకన్య

అనంతపురం సప్తగిరి సర్కిల్: రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు. విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ స్విమ్మింగ్ పోటీల్లో జిల్లాకు చెందిన శ్రీకన్య బ్యాక్ స్ట్రోక్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ చూపి, ద్వితీయ స్థానంలో నిలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఆమెను డీఈఓ సాయిరాం, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి రవికుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

టీటీడీ ఆధ్యాత్మిక చింతన అభినందనీయం



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న చేతన్ గిరిమహారాజ్ స్వామీజీ తదితరులు

అనంతపురం కల్చరల్: సమాజంలో ఆధ్యాత్మిక పరంపర పెంచే కార్యక్రమాలను తిరుమల తిరుపతి దేవస్థానాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తుండడం అభినందనీయమని సంత్ సేవాలాల్ మహారాజ్ పరంపర నుంచి విచ్చేసిన శ్రీచేతన్‌గిరి మహారాజ్ అన్నారు. సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు విశిష్ట అతిథులుగా జిల్లాకు విచ్చేసిన చేతన్‌గిరి మహారాజ్, యోగీజీ సోమవారం టీటీడీ ఆధ్వర్యంలో సాగుతున్న మహాశివరాత్రి మహోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ధర్మప్రచార మండలి ప్రతినిధులు శ్రీపాద వేణు, కార్యక్రమ సహాయకులు బాబుతో కలిసి వారు మాట్లాడుతూ పరమేశ్వరుడు లింగాకారం దాల్చిన పర్వదినమే మహాశివరాత్రి అన్నారు. ఈనెల 18న సాయంత్రం నుంచి 19 ఉదయం వరకు టీటీడీ కల్యాణ మండపంలో జరిగే వేడుకల్లో పాల్గొని, కాలభైరవుడి కంకణాలు, స్ఫటిక లింగాలు, పంచముఖరుద్రాక్షలు అందుకోవాలని సూచించారు.

టీపీఎస్‌సీ చైర్మన్‌ను కలిసిన ఎంపీ రంగయ్య



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ జనార్దన్ రెడ్డిని కలిసిన ఎంపీ తలారి రంగయ్య

అనంతపురం సప్తగిరి సర్కిల్/అనంతపురం క్రైం: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బీ జనార్దన్ రెడ్డిని అనంతపురం ఎంపీ తలారి రంగయ్య మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాకు విచ్చేసిన ఆయన్ను స్థానిక ఆర్డీటీ ఏఎఫ్ ఎకాలజీ సెంటర్‌లో కలిసి సన్మానించారు. కార్యక్రమంలో ఆర్డీటీ ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ వైవి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు. నగరంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బీ జనార్దన్‌రెడ్డికి మేయర్ వసీం తదితరులు పుష్పగుచ్ఛం అందించి, సన్మానించారు. నగర పాలక సంస్థలో చేస్తున్న అభివృద్ధి పనులపై మేయర్ తెలియజేశారు. కార్పొరేటర్ శ్రీనివాసులు, కోఆప్షన్ సభ్యుడు షంషుద్దీన్, నాయకులు మధు, తదితరులు పాల్గొన్నారు.

అనంత చెస్ టోర్నీ విజేతగా సహృద్



చెస్ టోర్నీలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు

అనంతపురం సప్తగిరి సర్కిల్: ఆల్ అనంతపురం చెస్ అసోసియేషన్, ఏ1 చెస్ ఆకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ఆదర్శ స్కూల్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ వేదికగా నిర్వహించిన జిల్లా స్థాయి చెస్ టోర్నీ విజేతగా సహృద్ నిలిచాడు. అనంత చెస్ టోర్నీ-2023 చెస్ పోటీల్లో 30 పాఠశాలలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. వారికి 7 పాయింట్లకు చెస్ టోర్నీని నిర్వహించారు. 7 పాయింట్లకు 7 పాయింట్లు సాధించి సహృద్ ప్రథమ స్థానంలో, 7కు 6 పాయింట్లు సాధించి యశస్విని, 7 కు 6 పాయింట్లు సాధించి నితీష్ చౌదరి తృతీయ స్థానంలో నిలిచారు. ప్రథమ స్థానంలో నిలిచిన వారికి 3 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి 2 వేలు, తృతీయ స్థానంలో నిలిచిన వారికి వెయ్యి రూపాయల నగదు పురస్కారాన్ని అందించారు. కార్యక్రమానికి డాక్టర్ సుప్రజా చౌదరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడాకారులు అత్యుత్తమ స్థాయికి ఎదగాలన్నారు. టోర్నీ నిర్వాహకులు మల్లికార్జున, ఆదిరత్నకుమార్, గోవిందరాజులు, రవీంద్ర, దేవరాజ్, మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్వో వాటర్ ప్లాంట్ల ప్రారంభం



ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న బీసీ సంక్షేమశాఖ డీడీ కుష్బూకొఠారి

అనంతపురం రూరల్: సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండీ, సీఈఓ, సాహితీ గగన్ మహల్ సంస్థ అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది ప్రతాప్‌రెడ్డి సహకారంతో ఆర్వో వాటర్ ప్లాంట్లను బీసీ సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ కుష్బూ కొఠారి సోమవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు స్వచ్ఛమైన నీరందించడానికి దాతలు ముందుకు రావడం సంతోషించదగ్గ విషయమన్నారు. నగరంలోని ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహం, నార్పల ప్రభుత్వ వసతి గృహంలో వాటర్‌ప్లాంట్లు ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏబీసీడబ్లూఓ సుభాషిణి, వార్డెన్లు పాల్గొన్నారు.

సూపర్ స్పెషాలిటీలో ఎపిలెప్సీ దినోత్సవం

అనంతపురం సప్తగిరి సర్కిల్: సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో అంతర్జాతీయ ఎపిలెప్సీ దినోత్సవాన్ని ఇంటస్ ఫార్మా కంపెనీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఆస్పత్రి న్యూరో సర్జరీ విభాగాధిపతి డాక్టర్ భాస్కర్ రోగులకు, వారి సహాయకులకు, పారా మెడికల్ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఎపిలెప్సీ వ్యాధి మూర్ఛ వ్యాధి అని భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదన్నారు. మూర్ఛ వ్యాధి న్యూరోలాజికల్ డిజార్డర్ అని తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు రవితేజ, డాక్టర్ భాస్కర్‌బాబు, డాక్టర్ హారిక, డాక్టర్ ధరణి, డాక్టర్ సందీప్, పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు. అంతకుముందు కిమ్స్ సవీరా ఆస్పత్రిలోనూ సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ డాక్టర్ జాషువ కాలేబ్ అంతర్జాతీయ మూర్ఛ వ్యాధిపై అవగాహన కల్పించారు.

బాబూ..లోకేష్‌కు నేర్పిన సంస్కారం ఇదేనా?



మీడియాతో మాట్లాడుతున్న మేయర్ వసీం

అనంతపురం క్రైం: చంద్రబాబూ..లోకేష్‌కు నేర్పిన సంస్కారం ఇదేనా? అని నగర మేయర్ వసీం ప్రశ్నించారు. నారా లోకేష్ చేస్తున్న పాదయాత్రకు ప్రజలు, కార్యకర్తలు ఎవరూరాలేదన్న అక్కసుతో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని అరేయ్..ఒరేయ్ అంటూ మాట్లాడడమేమిటని అన్నారు. 14 ఏళ్ల పాటు సీఎంగా ఉన్న చంద్రబాబు.. తన బిడ్డకు నేర్పినా సంస్కారం ఇదేనా? అని మేయర్ ప్రశ్నించారు. ఇటీవల టీడీపీ నాయకుడు నారా లోకేష్ సీఎం వైఎస్ జగన్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై మేయర్ వసీం నగరపాలక సంస్థలో విలేకరులతో మాట్లాడారు. లోకేష్ ప్రత్యక్ష ఎన్నికల్లో గెలుపొంది, మంత్రి పదవిలో ఉంటే ఎలా నడుచుకోవాలో తెలిసేదన్నారు. గతంలో ఎందరో పాదయాత్రలు చేశారని, ఆయా పార్టీల బలోపేతానికి ప్రజల్లో చైతన్యం తెచ్చేలా ఉండేవన్నారు. తన పాదయాత్రకు వెయ్యి మంది పోలీసులు మోహరించారని లోకేష్ చెప్పుకుంటున్నారని, ఇతనేమన్నా అమెరికా ప్రెసిడెంటా అన్నారు. ఆయన పాదయాత్రకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పోలీసులు కలుపుకొని 200 మంది మాత్రమే వస్తున్నారన్నారు. ఎవరూ లోకేష్ తరహాలో వ్యక్తిగత విమర్శలు చేయలేదన్నారు. లోకేష్‌లా ఎవరూ పాదయాత్ర చేసి ఉండరన్నారు. పాదయాత్ర చేస్తున్నాడో ..లేక ఫొటో షూట్ చేస్తున్నాడో ఆయనకే తెలియాలన్నారు. లోకేష తీరును ప్రజలందరూ గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో మరోసారి టీడీపీకి గట్టిగా బుద్ధి చెబుతారన్నారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, కార్పొరేటర్లు శ్రీనివాసులు, సైఫుల్లాబేగ్, రహంతుల్లా పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్



మాట్లాడుతున్న డా. సునీల్‌బిరావ్

అనంతపురం రూరల్: విద్యార్థులు కష్టపడి చదివితేనే భవిష్యత్ ఉంటుందని బెంగళూరు ఎమిటీ యూనివర్సిటీ డైరెక్టర్ డా.సునీల్‌బిరావ్ పేర్కొన్నారు. సోమవారం పీవీకేకే పీజీ కళాశాలలో ఫ్యూచర్ వర్క్ ఫోర్స్ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన బెంగళూరు ఎమిటీ యూనివర్సిటీ డైరెక్టర్ డా.సునీల్‌బిరావ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కష్టపడి ఇష్టపడి చదివితే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ప్రస్తుత తరుణంలో సాఫ్ట్ స్కిల్స్ ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చదువుతో పాటు తల్లిదండ్రులు, పెద్దలపై గౌరవం, మర్యాదలు ఉంటేనే ఎక్కడైనా రాణించగలరన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మునికృష్ణారెడ్డి, ఎంఎంఎస్ఓ కోఆర్డినేటర్ వెంకట్ కుమార్, కేశవయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన డీఈఓకు అభినందనలు



నూతన డీఈఓను సన్మానిస్తున్న అపుస్మా నాయకులు

అనంతపురం: నూతన డీఈఓ ఎం.సాయిరాం పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అభినందనలు వెల్లువెత్తాయి. సోమవారం జిల్లా ప్రైవేట్ పాఠశాల సంఘం అధ్యక్షుడు (అపుస్మా) పుల్లా రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కరస్పాండెంట్‌లు డీఈఓకు శుభాకాంక్షలు తెలిపారు. ఏడీపీఎస్ఏ జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమణా రెడ్డి తదితరులు డీఈఓకు అభినందనలు తెలియజేశారు.

16న రాయలసీమ విద్యార్థుల సదస్సు

అనంతపురం అర్బన్: రాయలసీమ కరువు- విద్యా, ఉపాధి రంగాల సంక్షోభం- కర్తవ్యాలు అంశంపై రాయలసీమ విద్యార్థుల సదస్సును ఈనెల 16న నిర్వహిస్తున్నట్లు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్ఓ) రాష్ట్ర కోశాధికారి భాను తెలిపారు. స్థానిక ఆర్ట్స్ కళాశాల వద్ద భాను, ఇతర నాయకులు పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా భాను మాట్లాడుతూ సదస్సు ఈనెల 16న ఉదయం 10 గంటలకు తిరుపతి ఎస్వీ విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాను నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరై సదస్సును విజయంతం చేయాలని పిలుపునిచ్చారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

అనంతపురము డివిజన్

9912220719, 9912220732, 9912220724, 9010223702, 9010567770, 9010588846, 9912220727

మండే ఎండ.. సేదతీరుదాం ఇలా..

ఫిబ్రవరిలోనే ఎండలు మండుతున్నాయి. నగరవాసులు ఎండవేడిమికి తాళలేక బజారుకు వెళ్లాలంటే గొడుగు నీడన, ఇళ్లలో ఉండలేక చెట్టుకిందన సేదతీరుతున్నారు. పాదచారులు తలకు తలపాగా, వాహనదారులు స్కార్ఫ్‌లు చుట్టుకొని, టోపీలు ధరించి వెళ్లాల్సి వస్తోంది. పేదవాడి ఫ్రిడ్జిగా పేరున్న కుండలను నగరవాసులు కొనుగోలు చేస్తున్నారు. చెరుకు రసంతోపాటు చల్లనిపానీయాలు, కొబ్బరిబోండాలు, కర్బూజా, కళింగర పండ్లకు గిరాకీ పెరిగింది. నగరంలో పలు చోట్ల విక్రయాలు ఊపందుకున్నాయి.

- సాక్షి ఫొటోగ్రాఫర్, అనంతపురం:



చెట్టుకింద సేద తీరుతున్న వృద్ధులు



కుండలు తయారు చేస్తున్న దృశ్యం





కళింగర పండ్లు విక్రయిస్తున్న వ్యాపారి, కొబ్బరిబోండాలు కొనుగోలు చేసేందుకు క్యూకట్టిన జనం



చెరకు రసం తాగుతున్న దృశ్యం



స్కార్ఫ్ కట్టుకొని వెళ్తున్న మహిళ